# నలుదిక్కులు

జాతీయ డిజిటల్ తెలుగు దినపత్రిక ప్రతిక్షణం - ప్రజల పక్షం

ఎడిటర్ : వీరయ్య. బొబ్బిళ్ళపాటి శుక్రవారం 29/5/2026 సంపుటి : 4 సంచిక :253





### రాత్రికి రాత్రి కోటీశ్వరులు

(నలుదిక్కులు ):

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో వచ్చిన విప్లవం ప్రపంచంలోని అతిపెద్ద టెక్ కంపెనీల ఆదాయాలను నయా శిఖరాలకు చేర్చింది. దీని ప్రభావం ఇప్పుడు ఆ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగుల సంపాదనపై కూడా అద్భుతంగా కనిపిస్తోంది. దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ టెక్ దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ చిప్ వ్యాపార విభాగంలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులకు రికార్డు స్థాయిలో బోనస్‌లు ఇవ్వాలని ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ఆ కంపెనీ ఉద్యోగులు ఒక్కసారిగా కోటీశ్వరులుగా మారిపోయారు.




### ఈషా సింగ్ సంచలన రికార్డు.

(నలుదిక్కులు )


షూటింగ్‌లో భారత్‌కు స్వర్ణం25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో 43 పాయింట్లతో ఈషా సింగ్ సరికొత్త ప్రపంచ రికార్డు.గతంలో ఉన్న 42 పాయింట్ల రికార్డును అధిగమించి హిస్టరీ క్రియేట్ చేసిన 21 ఏళ్ల భారత షూటర్. గ్లోబల్ స్టేజ్‌పై భారత కీర్తి పతాకాన్ని ఎగరేస్తూ సరికొత్త చరిత్ర సృష్టించిన ఈషా



### తొలి హైడ్రోజన్ రైలుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

(నలుదిక్కులు )

దేశంలోనే తొలి హైడ్రోజన్ రైలుకు కేంద్రం అనుమతిని ఇచ్చింది. ఉత్తర రైల్వే పరిధిలోని జింద్-సోనిపట్ మార్గంలో 10 బోగీలతో కూడిన ఈ రైలు గంటకు75కి.మీ.వేగంతో ప్రయాణించనుంది. హైడ్రోజన్, ఆక్సిజన్ కలయికతో విద్యుత్తు ఉత్పత్తి చేసే ఈ రైలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే పలు ధ్రువీకరణ దశల తర్వాతే ఈ వినూత్న రైలు ప్రయాణికులకు అందుబాటు లోకి రానుంది



### 2030 నాటికి రికార్డు స్థాయి వేడి ఖాయం

(నలుదిక్కులు )

ప్రపంచ వాతావరణ సంస్థ2030 నాటికి రికార్డు స్థాయి వేడి సంవత్సరం నమోదయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని ఐక్యరాజ్యసమితికి చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరించింది. 2026-30 మధ్య ఒక ఏడాది అత్యధిక వేడిగా నమోదయ్యే అవకాశం 86శాతం ఉందని తెలిపింది. శిలాజ ఇంధనాల వినియోగం వల్ల పెరిగిన కార్బన్ ఉద్గారాలు, ఎల్ నినో ప్రభావమే దీనికి కారణమని పేర్కొంది. ఉద్గారాలను తగ్గించకపోతే పరిస్థితి మరింత

# రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం.

## ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి

**రష్యా,మే 28 (నలుదిక్కులు ):** ఈ నేపథ్యంలో కొన్ని సంచలన గణాంకాలు వెలుగులోకి వచ్చాయి. 2022 నుంచి జరుగుతోన్న ఈ ఘర్షణల్లో రష్యాకు సైనిక పరంగా భారీ నష్టం వాటిల్లినట్లు కనిపిస్తోంది. ఈ పోరులో 5 లక్షల



మంది మాస్కో సైనికులు ప్రాణాలు కోల్పోయారని బ్రిటన్ నిఘా వర్గాలు అంచనావేశాయి .మరోవైపు, యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి తాము 55 వేలమంది సైనికులను కోల్పోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఈ ఫిబ్రవరిలో వెల్లడించారు. ఇరువైపులా ప్రాణనష్టం భారీగానే ఉన్నా.. రెండు దేశాలు వాస్తవ లెక్కలను వెల్లడించట్లేదనే ఆరోపణలున్నాయి. గత నాలుగేళ్లుగా డాన్బాస్ ప్రాంతంలోని ఉక్రెయిన్ స్థావరాలపై దాడుల కోసం రష్యా తన సైనికులను దశలవారీగా మోహరించింది. కొత్తగా చేరిన సైనికులు, జైళ్ల నుంచి నియమించుకున్నవారు ఈ ఘర్షణల్లో పాల్గొన్నారు. వారికి సరైన శిక్షణ లేకపోవడం.. యుద్ధరంగంలో భారీగా ప్రాణనష్టానికి దారితీస్తున్నట్లు కనిపిస్తోంది.మరోవైపు, అమెరికా, దాని మిత్రదేశాలు సరఫరా చేసే క్షిపణి వ్యవస్థలు, ఫిరంగి, అధునాతన డ్రోన్లను ఉక్రెయిన్ ఉపయోగిస్తోంది. కమాండ్ పోస్టులు, సైనిక సమూహాలు లక్ష్యంగా జెలెన్స్కీ సైన్యం దాడులు చేస్తోంది. దాంతో ఈ నష్టం మరింత పెరిగిందనే అంచనాలున్నాయి. ఈ దాడులను ఎదుర్కొనేలా రష్యా సుశిక్షితులైన సైనికులను నియమించకోలేకపోతుందని, విధుల్లో ఉన్నవారిని కాపాడుకునేలా ఎలాంటి రక్షణకవచాలను సమీకరించలేకపోతుందని యూకే నిఘా వర్గాలు అంచనా వేశాయి. ఈ కారణాలే రష్యాను దెబ్బతీస్తున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ఇదిలా ఉంటే, ఆర్మీలో యువతను చేర్చుకునేందుకు రష్యా ప్రభుత్వం వారికి పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా రక్షణశాఖతో ఒప్పందం కుదుర్చుకునే వారికి, వారి కుటుంబాలకు ఉండే రుణాల్లో 10 మిలియన్ రూబుల్స్ (సుమారు రూ.1.33కోట్లు) వరకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. కొత్తగా సైన్యంలో చేరాలనుకునే వారు కనీసం ఏడాది పాటు కొనసాగుతానని హామీ ఇవ్వాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించిన నిర్ణయంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ సంతకం చేసినట్లు వార్తలు వచ్చాయి

# సీఎం పదవికి సిద్ధరామయ్య రాజీనామా

## సిద్ధూ కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్న డీకే

**కర్ణాటక, మే 28 (నలుదిక్కులు ):** కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. గత కొంతకాలంగా సాగుతున్న ఉత్కంఠకు తెరదించుతూ, ముఖ్యమంత్రి సిద్దరామయ్య తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.బెంగళూరులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రుల సమక్షంలో ఆయన ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైకమాండ్ ఆదేశాల మేరకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు ముఖ్యమంత్రి బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు సిద్దరామయ్య ప్రకటించారు. తన సహచర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపేందుకే ఈ అల్పాహార విందు ఏర్పాటు చేసినట్లు మంత్రి పరమేశ్వర తెలిపారు. ఈ సమావేశంలో ఒక ఆసక్తికర దృశ్యం చోటుచేసుకుంది. కాబోయే ముఖ్యమంత్రిగా భావిస్తున్న డీకే శివకుమార్, సిద్దరామయ్య కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు. సిద్దరామయ్య కూడా ఆయనను ఆశీర్వదించి, అధికార మార్పిడికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.అయితే ప్రస్తుతం కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఇండోర్ పర్యటనలో ఉన్నారు. రాజీనామా ప్రక్రియను ఆలస్యం చేయకూడదని సిద్దరామయ్య భావిస్తున్నారు. గవర్నర్ అందుబాటులో లేకపోయినా,




ఆయన కార్యదర్శికి లేదా లోక్‌భవన్‌లో లేఖను అందజేయాలని నిర్ణయించుకున్నారు. అయితే, రాజీనామా ఆమోదం పొందాలంటే ఆయన వ్యక్తిగతంగా గవర్నర్‌ను కలవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.సిద్దరామయ్య రాజీనామా ప్రకటన వెలువడగానే బెంగళూరు నగరం అంతటా డీకే శివకుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ భారీ పోస్టర్లు వెలిశాయి. ఢిల్లీ నుంచి నేరుగా సిద్దరామయ్య నివాసానికి చేరుకున్న డీకే, దాదాపు అరగంట పాటు ఆయనతో ఏకాంతంగా చర్చలు జరిపారు.సిద్దరామయ్య ఇకపై జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీనిపై మంత్రి పరమేశ్వర స్పందిస్తూ, అది పూర్తిగా హైకమాండ్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. కాసేపట్లో సిద్దరామయ్య, డీకే శివకుమార్ సంయుక్తంగా నిర్వహించబోయే మీడియా సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ మార్పుతో కర్ణాటక రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం మొదలుకానుంది

# ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్ పూర్తిగా మూసివేత

## ఈవో శ్రీ శీనా నాయక్ సమీక్ష

**విజయవాడ, మే 28 (నలుదిక్కులు ):** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఘాట్ రోడ్ మరమత్తు పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, భక్తుల భద్రత దృష్ట్యా ఘాట్ రోడ్ వైపు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ




శీనా నాయక్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం శ్రీ కనకదుర్గ నగర్ వైపు నుండి ప్రత్యామ్నాయ రాకపోకలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ రోజు సాయంత్రం 4 గంటలకు ఈవో చాంబర్‌లో ఘాట్ రోడ్ మూసివేత, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు మరియు తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ఈవో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.హెచ్.వి.ఎస్.ఎన్. కిషోర్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమాదేవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ (ఎఈఓ ) బి.వి. రెడ్డి, పి.చంద్రశేఖర్, పి.సుధారాణి, ఎన్.రమేష్ బాబు, కె.గంగాధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.భక్తుల సౌకర్యార్థం తీసుకున్న ముఖ్య నిర్ణయాలు అండ్ ఆదేశాలు:ప్రోటోకాల్ ఆఫీస్ మార్పు: ప్రస్తుతం ఘాట్ రోడ్డులో ఉన్న ప్రోటోకాల్ ఆఫీస్‌ను తక్షణమే కొండ దిగువన శ్రీ కనకదుర్గ నగర్‌లో కొత్తగా నిర్మించిన భవనంలోకి మార్చడానికి ఆదేశాలు జారీ చేశారు.ఉచిత బ్యాటరీ వాహనాలు: కొత్త ప్రోటోకాల్ ఆఫీస్ వద్ద భక్తుల రవాణా కొరకు ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో తగినన్ని బ్యాటరీ వాహనాలను నిరంతరం అందుబాటులో ఉంచుతారు.సిబ్బంది మరియు సెక్యూరిటీ పెంపు: భక్తుల రద్దీని నియంత్రించడానికి ఘాట్ రోడ్ లో ఉన్న టికెట్ కౌంటర్ సిబ్బందిని కొత్త ప్రోటోకాల్ ఆఫీస్ వద్దకు మార్పు చేశారు. అలాగే కొత్త ప్రోటోకాల్ ఆఫీస్ నుండి మహా మండపం వరకు అదనపు సెక్యూరిటీ గార్డులను, సూపర్‌వైజర్లకు విధులు కేటాయింపు.ప్రత్యేక దర్శన పాయింట్: ప్రోటోకాల్ పరిధిలోకి వచ్చే భక్తుల దర్శనాల కోసం మహా మండపం వద్ద ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రత్యేక పాయింట్‌ను ఏర్పాటు చేశారు.నిత్య పూజల భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: నిత్య పూజలు, సేవల కొరకు కొండపైకి వచ్చే భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఫెస్టివల్ విభాగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.మైక్ ద్వారా నిరంతర సమాచారం: ఘాట్ రోడ్ మూసివేత, ప్రత్యామ్నాయ మార్గాల గురించి భక్తులకు అవగాహన కల్పించేందుకు ఆలయ పరిసరాల్లో మైక్ ద్వారా నిరంతరం అనౌన్స్‌మెంట్స్ (ప్రచారం) చేయాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.వెహికల్ పార్కింగ్ నిమిత్తం ప్రత్యామ్నాయ ఏర్పాటు :మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గల ప్రదేశం లో వాహనాల పార్కింగ్ కు మరియు సీతమ్మవారి పాదాలు నుండి, కుమ్మరి పాలెం సెంటర్ నుండి, పున్నమి ఘాట్ నుండి నిరంతరం దేవస్థానం బస్సులు ఏర్పాటు కు చర్యలు.“ఘాట్ రోడ్ మరమత్తు పనుల దృష్ట్యా భక్తుల భద్రతను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకోబడింది.సుమారు 15 రోజుల పాటు ఏపీ గవర్నమెంట్ ఆర్ అండ్ బి శాఖ వారి ఆధ్వర్యంలో జరిగే ఈ పనుల నిమిత్తం దేవస్థానం అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి. భక్తులు కూడా ఆలయ సిబ్బందికి సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.”కేవలం వృద్ధులకు, వికలాంగులకు, చంటి బిడ్డల తల్లులకు మాత్రమే లిఫ్ట్ వైపు నుండి కొండపైకి ప్రవేశం ఉంటుందని,మహా మండపం మెట్ల మార్గంలో కొండ పైకి చేరేందుకు ఏర్పాటు చేసామని ఈవో వికె శీనా నాయక్ పేర్కొన్నారు

### దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో రూ.1.22 కోట్ల హవాలా నగదు స్వాధీనం;

# సికింద్రాబాద్‌లో ఒకరి అరెస్టు

**సికింద్రాబాద్, మే 28 (నలుదిక్కులు ):** ముంబై నుండి హైదరాబాద్‌కు దేవగిరి ఎక్స్‌ప్రెస్ రైలులో హవాలా నగదును తరలిస్తున్న 40 ఏళ్ల వ్యక్తిని సికింద్రాబాద్ వద్ద జి ఆర్ పి మరియు ఆర్పీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం నాడు బొల్లారం మరియు మల్కాజిగిరి రైల్వే స్టేషన్ల మధ్య నిర్వహించిన సంయుక్త తనిఖీ ఆపరేషన్ సమయంలో పట్టుకున్నారు.విచారణ సందర్భంగా, ముంబైలో ‘కాంత జ్యువెలరీ’ని



ఆ వ్యక్తి వద్ద రూ.1,22,70,000 నగదుతో కూడిన ఒక బ్యాగు లభించింది; అయితే, ఆ నగదు మూలాన్ని లేదా దాని ఉద్దేశాన్ని వివరించే ఎటువంటి సరైన పత్రాలను సమర్పించడంలో అతను విఫలమయ్యాడు. తదుపరి విచారణ నిమిత్తం పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు .మహారాష్ట్రలోని అమరావతి జిల్లాకు చెందిన విజయ్ అంబాదాస్ గుప్తాగా గుర్తించిన ఈ నిందితుడిని, నడుపుతున్న సంతోష్ సేథ్ అనే వ్యక్తి నుండి తాను ఈ నగదును సేకరించినట్లు నిందితుడు వెల్లడించాడు. సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్‌లో ఉన్న ఒక ఆభరణాల దుకాణంతో సంబంధం ఉన్న ‘బంటి’ అనే మరో వ్యక్తికి ఈ నగదును అప్పగించాలని తనకు సూచించినట్లు అతను తెలిపాడు. ఈ నగదును తరలించినందుకు గాను తనకు రూ.5,000 ఇస్తామని ఆఫర్ చేసినట్లు నిందితుడు పేర్కొన్నాడు

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన వై ఎస్ జగన్



**తాడేపల్లి, మే 28 (నలుదిక్కులు ):** శుభాకాంక్షలు తెలిపిన ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ

# సమగ్ర సంక్షేమ కార్డును రూపొందించాలని

## అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మే 28 (నలుదిక్కులు ):** రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా ‘సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్) రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు.తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు , సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి , ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తో పాటు ఇతర ఉన్నతాధికారుల సమీక్షలో ముఖ్యమంత్రి గారు ఈ విషయంపై



ప్రత్యేకంగా చర్చించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా

నలుదిక్కులు
జాతీయ డిజిటల్ తెలుగు దినపత్రిక — ప్రతిక్షణం - ప్రజల పక్షం
జనరల్ న్యూస్ శుక్రవారం 29/5/2026

# రహదారుల అనుసంధానమే గ్రామాల అభివృద్ధి

## సర్పంచి బల్గూరి. స్నేహ దుర్గయ్య



**కోదాడ, మే 28, (నలుదిక్కులు) :** రహదారుల అనుసంధానమే గ్రామాల అభివృద్ధి రహదారులు ప్రజలకు అనుకూలంగా ఉన్నప్పుడే వారి వ్యాపారాలు, రాకపోకలు సజావుగా సాగుతాయని గ్రామ సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామానికి, కాపుగల్లు గ్రామానికి మధ్యలో గల అంతర్గంగా వాగుపై 1 కోటి 50 లక్షలతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గణపవరం గ్రామ సర్పంచి బల్గూరి స్నేహ దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డిలు పాల్గొని భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్ద కాలం రెండు గ్రామాల కల స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో తీరనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే పట్టుదలతో ఈ బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి సిఆర్ఆర్ 2024-25 నిధులతో ఎగ్జిక్యూటివ్ అండ్ చీఫ్ పిఆర్ఈడి హైదరాబాదు వారు నిధుల శాంక్షన్ తో బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే గణపవరం, కాపుగల్లు, సర్వేశ్వరాపురం, దొరకుంట, రెడ్లకుంట, కూచిపూడి, నల్లబండగూడెం, గ్రామాలకు ప్రజలు రాకపోకలు ఎంతో సులువుగా ఉంటుందని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగితే ఈ ప్రాంత రైతులకు వారి పంటలను మార్కెట్ కి పంపడానికి ఎంత సులువుగా ఉంటుందని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి సహకరించిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమాటి అనంతరామిరెడ్డి, ఉపసర్పంచి కోటేశ్వరరావు మాజీ సర్పంచిలు తొండపు సతీష్, వి గురవయ్య, చిట్టా రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి సుమన్ రెడ్డి, గిరిధర్, మాధవరావు, దేవాలయ చైర్మన్ ఇర్ల వరహాల్ రెడ్డి, ఇర్ల శ్రీనివాసరెడ్డి. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని శ్రీను, జె నాగ ప్రసాద్, నాగేశ్వరరావు ధర్మకర్త కరుణాకర్ రెడ్డి, పోశం కృష్ణయ్య, పి శ్రీను, బొర్రా.మధు ఆదిరెడ్డి,ధనమూర్తి, కే వెంకటేశ్వర్లు, కాపుగల్లు వార్డు మెంబర్లు, గణపవరం వార్డు మెంబర్లు, రెండు గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# బక్రీద్ వేడుకల్లో పాల్గొని మైనారిటీ సోదరులకు

## శుభాకాంక్షలు తెలిపిన పులిమామిడి



**సంగారెడ్డి, మే 28 (నలుదిక్కులు ):** సదాశివపెట్టపట్టణ సమీపంలోని ఎంక్కెపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఫారూక్ నివాసంలో ఏర్పాటు చేసిన బక్రీద్ పండుగ వేడుకల్లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని వారి కుటుంబ సభ్యులందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించే గొప్ప పండుగలలో బక్రీద్ ఒకటని అన్నారు.ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో, ఆనందాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని కోరుకున్నారు. పేద ప్రజలకు సహాయం చేయడం బక్రీద్ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ప్రతి కుటుంబంలో సంతోషం, ఆరోగ్యం నెలకొనాలని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా మరోసారి ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి వారు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వారి మిత్రులు రమేష్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, రహాన్, ఫారూక్, అనిల్, గుణాకర్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలు



**సుజాతనగర్,మే 28 (నలుదిక్కులు):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భముగా జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా ఎం షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని మహిళలకు 28.05.2026 నుండి 30.05.2026 వరకు ఆటల పోటీలు నిర్వహించబడునుఅందులో భాగంగా 28.05.2026 జిఎం కార్యాలయం శ్రీ ఇంక్లైన్ లేడీస్ క్లబ్ నందు మహిళలకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఓ టు జీఎం కోటిరెడ్డి హాజరై ఈ ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు జూన్ 2వ తేదీన రుద్రంపూర్ ప్రగతి వనం నందు సాయంత్రం నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతులు ప్రధానం చేయబడునని ఈ సందర్భంగా ఎస్ ఓ టు జీఎం కోటిరెడ్డి తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం కోటిరెడ్డి తో పాటు ఏజీఎం ఫైనాన్స్ బీభత్సా పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి డి వై పి ఎం హరీష్ వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్ సీనియర్ పి.ఓ మజ్జి మురళీ సేవకో-ఆర్డినేటర్ సి.హెచ్ సాగర్ ఇతర అధికారులు మరియు మహిళలు పాల్గొన్నారు

# నందమూరి తారక రామారావు జయంతి వేడుకను

## ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు



**జూలూరుపాడు, మే 28, (నలుదిక్కులు):** మండలంలో టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పీజీ కృష్ణమూర్తి, స్వర్ణ నరసింహారావులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేకును కట్ చేసి స్వీట్లు పంచారు అనంతరం నాయకులు మాట్లాడుతూ వెండితెరపై వెలుగు వెలిగి రాజకీయ అనుభవం లేకపోయినా పేద ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన కొద్ది నెలలోనే అధికారంలోకి వచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న పేదలకు పింఛన్లు ప్రతినెల అందించారు ప్రతి మండలానికి తాసిల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు దగ్గరగా సేవలు అదే విధంగా ఏర్పాటు చేశారు రెండు రూపాయలకే కిలో రేషన్ బియ్యాన్ని అందించిన ఘనత నందమూరి తారక రామారావుదని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డే వెంకటనారాయణ, చావా వెంకటేశ్వర్లు, కొండ వెంకన్న, పొదిల రామారావు, కళ్యాణం రమేష్, దుద్దుకూరి లక్ష్మణరావు, ఎల్లంకి పుల్లయ్య, తిరుమల రావు, సాయిని నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన

ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్, రాష్ట్రంలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, ప్రేమ, మానవత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వాన్ని నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత మరింత బలపడాలని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తాడేపల్లిలోని ఆయన నివాసంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ నాయకులు కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు వెలంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్, ఎమ్మెల్సీ మహ్మద్ రుహుల్లా, ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్, విజయవాడ మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ అధికార ప్రతినిధి వంగవీటి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## కోదాడ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ ఆలేటి. సత్యనారాయణ



**కోదాడ ; మే 28, (నలుదిక్కులు) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,తెలుగు జాతి ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ఆలేటి సత్యనారాయణ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కట్ట కొమ్మల గూడెం రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ జెండా గద్దె వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పార్టీ జెండా ఎగురవేసి ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆలేటి సత్యనారాయణ మాట్లాడుతూ, సామాన్య ప్రజలను పేదలను,బడుగు బలహీన వర్గాల ప్రజలను రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు.పటేల్, పట్వారీ వ్యవస్థను నిర్మూలించి దొరతనాన్ని ఉక్కుపాదంతో అణచివేసి, ప్రతినిత్యం ప్రజల అవసరాలు తెలుసుకుని అభివృద్ధి దిశలో నడిపిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని కొనియాడారు.డ్వాక్రా మహిళా సంఘాలకు నాంది పలికి,మహిళలంటే ఆదిపరాశక్తి అని చాటి, మహిళలకు ప్రతి రంగంలో 50 శాతం రిజర్వేషన్ ఉండాలని, ప్రతి రంగంలో ముందుండాలని మహిళలను ప్రోత్సహించిన మహాయోధుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి అజయ్, తాడేపల్లి రాము, కొమ్మవరపు స్వామి, తోట శీను, తంగేళ్ళ సురేష్ తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యుజే ఐజేయు మండల కమిటీ సభ్యుల సమావేశం.

## మండల అధ్యక్షునిగా చాపలమడుగు నరసింహారావు ఏకగ్రీవం




**జూలూరుపాడు, మే 28, (నలుదిక్కులు) :** మండల టియుడబ్ల్యూజే (ఐజేయు) నూతన మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాలులో గురువారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో మండల నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా చాపలమడుగు నరసింహారావు, ఉపాధ్యక్షులు బాదావత్ హథీరాం, ప్రధాన కార్యదర్శి సంఘం నాగరాజు, సహాయ కార్యదర్శి ఎస్కే బుడెన్ పాషా, కోశాధికారిగా అన్నవరపు జశ్వంత్, ప్రచార కార్యదర్శి రత్న కుమార్, కమిటీ సభ్యులు గా కాసిమల్ల సురేష్, తంబర్ల నరసింహారావు, ఎస్కే సమీర్ ను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు సిహెచ్ నరసింహారావు మాట్లాడుతూ 70 సంవత్సరాల నుండి ఉన్నటువంటి టియుడబ్ల్యూజే ఐజేయు కమిటీలో మండల అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకోవడం చాలా గౌరవంగా ఉందని ఆయన అన్నారు అదేవిధంగా మండలంలో మా యూనియన్ లో ఉన్న ప్రతి సభ్యులకి వృత్తిపరంగా ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తక్షణమే స్పందిస్తూ మా కమిటీ సభ్యుల పక్షాన న్యాయం ఉంటే ఎంత దూరమైనా పోరాటానికి సిద్ధంగా ఉంటానని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మిత్రులు. సీనియర్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కొలిపాక చంద్ర శేఖర్, మోదుగు ప్రభాకర్, మోదుగు ఆదాము, ఐజెయు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియాలో సభ్యులు తంబర్ల పుల్లారావు, బాపట్ల మురళి, ఆరెబోయిన కృష్ణ ప్రసాద్, బూరం రమేష్, కంచపోగు



నరసింహారావు, మంద లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**చుంచుపల్లి,మే 28 (నలుదిక్కులు) :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో వీకే సీఎం ప్రాజెక్టు ప్రభావిత మరియు పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా రాంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడిందిఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు బిపి మధుమేహం షుగర్ వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పించారు ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు సింగరేణి సంస్థ ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ



చూపించి ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు వి కే సి ఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహ రావు గారు మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారుఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి వి.కె.సి.ఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహ రావు వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్ ఏఐటీయూసీ నాయకులు ఎం.ఆర్.కే ప్రసాద్ ఐ ఎన్ టి యు సి నాయకులు గోపు కుమార్ ఇతర వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఇలవేల్పుల పండుగలో ఎమ్మెల్యే పాయం.వేంకటేశ్వర్లు



**అశ్వాపురం,మే 28 (నలుదిక్కులు):** బావనమ్మ చంద్రపాల (బాలరాజు) ఆదివాసుల ఇలవేల్పుల పండుగ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతి మరియు పూర్వీకుల ఆచారాలను కాపాడుకోవడం ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే పాయం. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, మహిళలు సంప్రదాయ నృత్యాలు మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు .ప్రజలతో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివాసీ సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం



కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, బాబు, తుక్కాని మధుసూదన్ రెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వేములపల్లి నరేష్, సర్పంచ్ లు కోంద్రు అంజమ్మ, ఏనిక ఉషారాణి, మచ్చా నరసింహ రావు, ఉప సర్పంచ్, ఎడమ సురేష్, ఏనిక రవి, ఆవుల రవి, చుంచు ఏకాంబరం, సోడే వెంకటేశ్వర్లు, వేముల విజయ్, నూకల సంపత్ కుమార్, మడకం సారయ్య, తాటి రాంబాబు, కాపా సుభద్ర, గొంది రామారావు, కోంద్రు రామచంద్రయ్య, బెజ్జంకి వెంకటాచారి, బట్టి వెంకన్న, ముమ్మడి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన

## చింత. సాయినాథ్

**సంగారెడ్డి, మే 28 (నలుదిక్కులు):** సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు, తెలంగాణ బీఆర్ఎస్ నాయకుడు చింతా. సాయినాథ్, సదాశివపేటలోని ఆధునిక ఈద్గా వద్ద ముస్లింలందరికీ ఈద్-ఉల్-అధా శుభాకాంక్షలు





తెలిపారు. పండుగల సందర్భంగా సదాశివపేటలో గంగా జామన నాగరికతను ప్రోత్సహించే పని చాలా కాలంగా ఒక సంప్రదాయంగా వస్తోందని ఆయన అన్నారు. దేశ భద్రత, అభివృద్ధి కోసం, ముఖ్యంగా సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రార్థించాలని ఆయన ముస్లింలందరినీ కోరారు. సంగారెడ్డి నియోజకవర్గం నుండి హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. వారి ప్రార్థనలలో సంగారెడ్డి అభివృద్ధి, శ్రేయస్సు కోసం ప్రార్థించాలని వారిని కోరారు

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పై

## స్పష్టతనివ్వాలి

### ఎస్.టి.యు

**చిలకలూరిపేట, మే 28 (నలుదిక్కులు ):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై స్పష్టత నివ్వాలని ఎస్.టి.యు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు కోరారు. ఈరోజు చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ




గత రెండు సంవత్సరాలుగా ప్రతి శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ, కేవలం ఉపాధ్యాయ సంఘాల నుండి వినతి పత్రాలు స్వీకరించడం మినహా, ఏ అంశం పైనా స్పష్టత రావడంలేదని అన్నారు. ఉపాధ్యాయుల అనేక సమస్యలు పెండింగ్లో ఉన్న నేటికీ పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు విద్యా సంవత్సరం పూర్తి అయ్యి, పాఠశాలల పునః ప్రారంభం కూడా దగ్గర పడుతుండగా ఈరోజుకి బదిలీలు, పదోన్నతులపై విద్యాశాఖ స్పష్టత ఇవ్వకపోవడం సరికాదన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే వర్తింపజేయాలని, పదవ తరగతి ప్రతిభావంతులకు ఇచ్చే షైనింగ్ స్టార్స్ ప్రోత్సాహకాలు కూడా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే అందించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని వారు కోరారు. 12వ పి.ఆర్.సి. నియామకం, 30శాతం మధ్యంతర భృతి మంజూరు పై ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని తక్షణమేమంజూరు కై నిర్ణయం తీసుకోవాలని కోరారు.పాఠశాల విద్యాశాఖను వెకేషన్ విభాగంగా ప్రకటించాలని అన్నారు.ఈ సంవత్సరం ఉపాధ్యాయులకు పేరుకు మాత్రమే వేసవి సెలవులు ప్రకటించడం జరిగిందని, ప్రతిరోజు ఉపాధ్యాయులంతా ఎన్రోల్మెంట్ డ్రైవ్, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన అనేక కార్యక్రమాలను ఆన్లైన్ చేయించడం జరిగిందని ఇందుకు సంపాదిత సెలవులను మాత్రం ఇవ్వడం లేదని, అందువల్ల మిగిలిన ప్రభుత్వ శాఖల వలనే విద్యాశాఖను కూడా వెకేషన్ విభాగంగా ప్రకటించాలని ఎస్ టి యు డిమాండ్ చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బొంత రవి,ఉపాధ్యక్షులు యం, శారద, రాష్ట్ర కౌన్సిలర్ విజయ్ కుమార్ పల్నాడు జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు షేక్ జమీర్ భాష,పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు వడ్లాన జయప్రకాష్. నాదెండ్ల మండల అధ్యక్షులు షేక్ మక్బూల్ బాషా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ చిలకలూరిపేట మండల అధ్యక్షులుషేక్ మస్తాన్ వలి కార్యదర్శి వి రమణా నాయక్ ఎడ్లపాడు మండల అధ్యక్షులు జి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ ఎస్ టి యు సీనియర్ నాయకులు చావలి మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# 4 ఏళ్ల చిన్నారిపై అత్యాచారం.

## కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష .

**రాజేంద్రనగర్, మే 28 (నలుదిక్కులు ):** రాజేంద్రనగర్ ఫాస్ట్ ట్రాక్ పోక్సో కోర్టు కీలక తీర్పు.ఆటో డ్రైవర్ సయ్యద్ యూసుఫ్‌కు కఠిన కారాగార శిక్ష.రూ.50 వేల జరిమానా విధించిన కోర్టు బాధిత చిన్నారికి రూ.3 లక్షల పరిహారం మంజూరు2020లో రాజేంద్రనగర్‌లో జరిగిన దారుణ ఘటనఆటోలో తీసుకెళ్లి చిన్నారిపై లైంగిక దాడి చేసిన నిందితుడు తీవ్ర గాయాలతో చిన్నారి... వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తల్లి కేసును పటిష్టంగా దర్యాప్తు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు పోక్సో చట్టం సెక్షన్ 6 కింద నేరం రుజువు'భరోసా' కేంద్రం ద్వారా బాధిత కుటుంబానికి కౌన్సెలింగ్, మానసిక మద్దతు.కేసులో కీలకంగా పనిచేసిన

## సమగ్ర సంక్షేమ కార్డును రూపొందించాలని

రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. ఈ విధానం అనుసరించడం వల్ల నిజమైన అర్హులకు పథకాలు మరింత కచ్చితంగా చేరుతాయని, అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు.ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు.ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, బీమా పథకాలు, ప్రభుత్వం తీసుకొస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు.లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ జరగాలని సూచించారు. ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని, వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డుతో లింక్ చేయాలని చెప్పారు. కేరళ నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్ట్‌లు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని తెలిపారు.పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశార

## చనిపోయిన కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న
### మేము సైతం మిత్ర మండలి

మణుగూరు,మే 28 (నలుదిక్కులు) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిమేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత సేవా కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వ్యక్తి చనిపోతే వారి కుటుంబ నికి సంబంధించిన పెద్ద దిక్కును పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉండి చనిపోయిన వ్యక్తి దహన సంస్కారాలు నిర్వహించు కోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన మేము సైతం మిత్రమండలి వ్యవస్థాపకులు గౌరవ పసునూరి భాస్కర్ అటువంటి నిరుపేద కుటుంబాలకు మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలవాలని వారి కష్టాల్లో కొంతైనా పాలుపంచుకోవాలనే సదుద్దేశంతో చనిపోయిన కుటుంబాలను ఆదుకోవడానికి మేము సైతం మిత్ర మండలి



చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ట్రస్ట్ ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది... దానిలో భాగంగాగ...మణుగూరు మండలం. కూనవరం గ్రామపంచాయతీ బావి కూనవరం ప్రాంతానికి చెందిన.. రాయల ప్రసాద్ 45 సంవత్సరాలు అనారోగ్యంతో ఈరోజు మరణించారు వీరిది నిరుపేద కుటుంబం ఇది తెలిసి మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ స్పందించి రాయల ప్రసాద్ కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు దహన సంస్కారాల కోసం అందచెయ్యడం జరిగింది..ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ మార్తి శ్రీనివాసరావు.. కోశాధికారి రంగా శ్రీనివాసరావు. అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్.. ట్రస్ట్ సభ్యులు పి జగన్ మోహన్.. చిందుకూరి రామారావు.గ్రామ పెద్దలు,తదితరు లు పాల్గొన్నారు

## 103 వ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు
### ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, మే 28 (నలుదిక్కులు ):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత రాజకీయాల్లోనే



కాకుండా సినీరంగంలో కూడా విశిష్టసేవలు అందించారని కొనియాడారు పేదప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు తెలుగువారి గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావుని ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహన్ని చెత్త కుప్పలో పడేసినందుకు నిరసనగా
### నల్ల బ్యాడ్జిలతో నిరసన.

అశ్వాపురం,మే 28 (నలుదిక్కులు ):అశ్వాపురం మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధ రాత్రి పోలీస్ బలగాల నడుమ అధికారులు ఇష్టం వచ్చినట్లు విగ్రహాన్ని జేసీబీ తో లాక్కొని ఆర్ అండ్ బి కార్యాలయం పక్కన చెత్తలో పడేసారు... దానికి నిరసనగా రోజు వారి కార్యక్రమంలో బాగంగా మూడోవ రోజు దళిత సంఘాల ఆధ్వర్యంలో చెత్తకుప్పలో పడేసిన విగ్రహం దగ్గర నుండి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం పెట్టిన ప్రధాన కూడలిలో నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది... అనంతరం దళిత



సంఘాల నాయుకులు మాట్లాడుతూ... అంబేద్కర్ విగ్రహం ఎక్కడైతే తీశారో మళ్ళీ అదే స్థానంలో పెట్టే అంతవరకూ నిరంతరం ఉద్యమాలు చేస్తామని అన్నారు... ఈ కార్యక్రమంలో ఇసంపల్లి కృష్ణ, గద్దల నాగేశ్వరరావు, చెట్టి సురేష్, గద్దల రామకృష్ణ, మద్దెల అన్నపూర్ణ, తోటమళ్ళ నిర్మల, మేకల భాస్కర్, రాజేష్, జూపెల్లి ధ్రువ కుమార్, మిరియాల బాలకృష్ణ,కాలవ విజయ రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు..

## త్యాగ నిరతికి, త్యాగానికి ప్రతీక బక్రీద్
### డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
### పాల్వంచ, పాత పాల్వంచ ఈద్గాల వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల దంపతులు

పాల్వంచ, మే 28 (నలుదిక్కులు



):త్యాగానికి, త్యాగ నిరతికి ప్రతీకగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు నిర్వహించుకొనే పండుగ బక్రీద్ (ఈద్ ఉల్ అదా) అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లిం సోదరుల పవిత్రమైన బక్రీద్ పండుగ సందర్భంగా పాల్వంచ ఇందిరా కాలనీలోని ఈద్గా వద్ద కొత్వాల, పాత పాల్వంచలోని ఈద్గా వద్ద కొత్వాల సతీమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు ముస్లిం సోదరులను కలుసుకొని, వారికి ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ త్యాగంతో పాటు భక్తికి, దానధర్మాలకు గుర్తు అయినా బక్రీద్ పర్వదినం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. అల్లాపై ప్రవక్త ఇబ్రహీం చూపిన



అచంచలమైన విశ్వాసానికి, అంకితభావానికి ప్రతీక బక్రీద్ అన్నారు. సమాజంలో వున్న పేదరికం, అసమానతలను తొలిగించి అందరిని సమానంగా ఆదరించడమే నిజమైన బక్రీద్ అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 6వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ బిఎస్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, పైడిపల్లి మహేష్, ఎస్ కె.చాంద్ పాషా, ఉండేటి శాంతి వర్ధన్, ఎస్ కె.బాషా, ఎస్ కె.షఫి, చింతలచెర్వు రమేష్, పాత పాల్వంచ ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ యాకుబ్, షేక్ జానీమియా, ఎండీ.నజీర్, షేక్ రెహ్మాన్, సయ్యద్ కరీం, షేక్ ఖాజామియా, ఇమామ్ అజ్మత్ అలీ, జలీల్, యాకుబ్, మున్నా, షబ్బీర్, కాంగ్రెస్ నాయకులు మసనం శరత్, బూసి శ్రీను, అక్కల రాంబాబు, తిరుమలరావు, యాటా నాసి, తదితరులు పాల్గొన్నారు

## వలస నాయకులకు విలువ సీనియర్ నాయకులకు కరువ?
### మండల కాంగ్రెస్ పార్టీలో వలస వర్సెస్ సీనియర్

జూలూరుపాడు, మే 29, (నలుదిక్కులు): మండల కాంగ్రెస్ పార్టీలో వలస వర్సెస్ సీనియర్ నాయకులు మధ్య వర్గ పోరు చినుకు చినుకు వానగా మారుతుంది ఎప్పటి నుండో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేస్తూ అధికారంలో ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీ కండువా మెడలో వేసుకొని పార్టీ జండా చేత పట్టుకొని కార్యక్రమాలు చేశాము గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పథకాలన్నీ చేజిక్కించుకొని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలు వచ్చి పెత్తనం చాలాఇస్తూ సీనియర్లమైన మాపై హుకుమ్ జారీ చేస్తూ ప్రజాప్రతినిధులకు దగ్గరవుతూ ప్రజాప్రతినిధులకు మమ్మల్ని దూరం చేస్తున్నారు కొందరు వలస వచ్చిన రాజకీయ నాయకులు అంటూ సీనియర్లు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు ఇలా మాలాంటి సీనియర్లను ప్రజాప్రతినిధులకు పార్టీకి దూరం చేసిన



మేము కాంగ్రెస్ పార్టీ వాదులమే కాంగ్రెస్ పార్టీ తప్ప వేరే పార్టీనీ కనీసం మా కలలో కూడా తీసుకురాము అంటూ కరకండిగా సీనియర్ నాయకులు తెలుపుతున్నారు

**కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో కనుమరుగయ్యే స్థాయి నుండి బతికించి అధికారంలోకి వచ్చే విధంగా చేసిన మాలాంటి వారికి గుర్తింపు లేదా?**

మండలంలో కాంగ్రెస్ పార్టీ కతం అయిపోయింది కనీసం కార్యకర్త కూడా మచ్చుకైనా లేరు అనే పరిస్థితిలో మండల వ్యాప్తంగా చర్చలు సాగుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఉంది హస్తం గుర్తు ఉంది అంటూ సీనియర్ నాయకులు గత జడ్పిటిసి ఎంపిటిసి లో వెంగన్నపాలెం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో మండల ప్రజలకు తెలిపిన సీనియర్ నాయకుడు ఎక్కడ? అంటూ మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు కనీసం పెద్దవారనే గౌరవం లేదు సీనియర్ నాయకులకు ప్రోటోకాల్ ప్రకారం పాటించే పని లేకుండా అంతా మా ఇష్టం మేము చెప్పిందే వేదం అంటూ వలస నాయకులు పెత్తనం చెలాయిస్తున్నారు కనీసం సీనియర్ నాయకులకు గౌరవం కూడా ఇవ్వనటువంటి పరిస్థితులు మండలంలో కనపడుతున్నాయి అంటూ చర్చలు జోరుగా సాగుచున్నవి ఇది ఇలానే కంటిన్యూ అయితే రాబోయే రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవటం ఖాయమంటూ విశ్లేషకులు పార్టీ నాయకులను హెచ్చరిస్తున్నారు

## మణుగూరు- రామగుండం నూతన రైల్వే లైన్
### కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణా జన సమితి

పాల్వంచ, మే 28 (నలుదిక్కులు ):తెలంగాణా రాష్ట్రం లో మణుగూరు- రామగుండం క్రొత్త రైల్వే లైన్ కేంద్రం మంజూరు చేసినందుకు ప్రధానమంత్రికి, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్, సిక్రింద్రాబాద్ కు, తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలంగాణా జన సమితి రాష్ట్ర కమిటి కృతజ్జతలు తెలియచేసింది. గురువారం పాల్వంచ లో టీజేయస్ ముఖ్య కార్యకర్తల సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బరగడి దేవదానం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు మాట్లాడుతూ సింగరేణి కోల్ మైన్స్ పారిశ్రామిక ప్రాంత మైన మణుగూరు - రామగుండం ను కలుపుతూ నూతన రైల్వే లైన్ నిర్మించాలని 2020 లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్



మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ జి,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిలకు వినతిపత్రం సమర్పించామని గుర్తు చేసారు.దానికి స్పందిస్తూ నూతన రైల్ నిర్మాణం వలన గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని,5,818 కోట్ల వ్యయంతో 207.8 కిలోమీటర్ల మేర నిర్మాణం చేపడుతున్నట్లు కేంద్రం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు మంథిని, భూపాలపల్లి,మేడారం, తాడ్వాయి మీదుగా సాగే ఈ లైన్ వల్ల మణుగూరు రామగుండం మధ్య దూరం 90 కిలోమీటర్ల తగ్గుతుఃదని తెలిపారు భద్రాచలం మేడారం భక్తులతో పాటు సింగరేణి బొగ్గు రవాణాకు ఎంతో కీలకం కానున్నదని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణా జన సమితి భద్రాద్రి జిల్లా వైస్ ప్రెసిడెంట్ సురకంటి ప్రభాకర్ రెడ్డి, మూల నాగిరెడ్డి,యం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ఏఎస్పీ జేవీ సంతోష్‌కు ఎస్పీగా పదోన్నతి

పల్నాడు, మే 28 (నలుదిక్కులు ):పల్నాడు జిల్లా పోలీసు శాఖలో అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న జేవీ సంతోష్‌కు ప్రభుత్వం ఎస్పీ హోదాకు పదోన్నతి కల్పించింది. ఈ మేరకు బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి పదోన్నతి అనంతరం ఆయనను మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే తదుపరి పోస్టింగ్ ఎక్కడ అనేదానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది గత రెండేళ్లుగా పల్నాడు జిల్లాలో సేవలందిస్తున్న జేవీ సంతోష్ పలు కీలక కేసుల దర్యాప్తు, ఛేదనలో తనదైన ముద్ర వేశారు. శాంతిభద్రతల పరిరక్షణలోనూ




కఠినంగా వ్యవహరించి పోలీస్ శాఖలో మంచి గుర్తింపు సంపాదించారు ఆయనకు ఎస్పీ హోదా రావడంతో జిల్లా పోలీసు

## దేచుపాలెంలో మట్టి మాఫియా..
### ముగ్గురు అధికారులు మూడు మాటలు..
### అనుమతులు లేవంటున్న రెవెన్యూ..
### ఉన్నాయంటున్న పోలీసులు..

వత్సవాయి, మే 28 (నలుదిక్కులు ):ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం దేచుపాలెం గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారం రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది.గ్రామంలో భారీగా ట్రాక్టర్లు, జేసీబీలతో మట్టి తరలింపు



జరుగుతుండగా... దీనిపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.అయితే ఈ వ్యవహారంపై అధికారులను ప్రశ్నిస్తే సమాధానాలు మాత్రం పొంతన లేకుండా ఉన్నాయి.వత్సవాయి పోలీస్ స్టేషన్ సిబ్బందిని ప్రశ్నించగా... “మా ఎస్ఐ అనుమతులు ఇచ్చారు. కావాలంటే స్టేషన్‌కు వచ్చి ఆర్డర్ కాపీ తీసుకెళ్లండి” అని చెప్పినట్లు సమాచారం.అదే విషయంపై వీఆర్వోను అడిగితే... “మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. ట్రాక్టర్లు, జేసీబీలను ఆపి పంపించాం. మా దగ్గర ఫొటోలు కూడా ఉన్నాయి” అని చెబుతున్నారు.ఇక ఆర్ఐ స్పందన మరోలా ఉంది. “అనుమతులు లేవు కాబట్టే మేము ఆపించాం. అనుమతులు ఉంటే ఎందుకు ఆపుతాం?” అని ప్రశ్నిస్తున్నారు.ఒకవేళ అనుమతులు ఉంటే రెవెన్యూ అధికారులు ఎందుకు ఖండిస్తున్నారు..?అనుమతులు లేకపోతే పోలీసుల పేరుతో ఎవరు అనుమతులు ఇచ్చారు..?అధికారులే ఇలా పరస్పర విరుద్ధంగా మాట్లాడుతుంటే ప్రజలు ఎవరిని నమ్మాలి.

## ప్రశ్నించినందుకు కర్రలు, రాడ్లతో దాడి చేస్తారా బలసాని

గుంటూరు, మే 28 (నలుదిక్కులు ):గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం వట్టిచెరుకూరు మండలం, యామర్రు గ్రామంలో, ఇటీవల వైయస్ఆర్ సీపీ నాయకులు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను తెలుగుదేశం పార్టీ నాయకులు చించివేయడం జరిగినది, ఇదేంటి అని ప్రశ్నించిన వైయస్ఆర్ సీపీ నేతల ఇళ్లపై కర్రలు, రాడ్లతో దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ గ్రామంలో పర్యటించి, దాడిలో గాయపడిన వైయస్ఆర్ సీపీ నేతలను కలిసి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి, పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. బలసాని మాట్లాడుతూ. ఇటీవల కాలంలో గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు వైయస్ఆర్ సీపీ నాయకులు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను మద్యం మత్తులో కావాలని చింపారు. అనంతరం గ్రామంలోని



వీధుల్లో ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ మా నాయకులను రెచ్చగొట్టారు. తమ ఫ్లెక్సీలను ఎందుకు చింపారని ప్రశ్నించగా అధికార మదంతో కర్రలు, రాడ్లు తీసుకుని మా కార్యకర్తల ఇళ్లపై టీడీపీ నాయకులు దాడులకు పాల్పడ్డారు అని అన్నారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ జరిగిన ఘటనపై కనీసం విచారణ చేయకుండా మా నాయకులను, మండల పార్టీ అధ్యక్షులు వీరనారాయణ గారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి బెదిరించారు, దాడులు జరగకుండా శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు ఏక పక్షంగా టీడీపీకి కొమ్ముకాస్తే ఇక శాంతి భద్రతల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన తెలుగుదేశం పార్టీ నాయకులపై పోలీస్ వారు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు లేకుంటే న్యాయపరంగా ఎదుర్కొంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో, వట్టిచెరుకూరు మండలం మరియు యామర్రు గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## మన్నారు పోలూరులో 16 చక్రాల ట్రాలీ ఇరుక్కుపోవడంతో భారీ ట్రాఫిక్
### వెంటనే స్పందించిన ఎస్సై అజయ్ కుమార్

సూళ్లూరుపేట, మే 28 (నలుదిక్కులు ):సూళ్లూరుపేట నుంచి మన్నారుపోలూరు మీదుగా బుచ్చినాయుకండ్రిగకు వెళ్లే ప్రధాన రహదారిలో భారీ ట్రాఫిక్ అంతరాయం చోటుచేసుకుంది. మన్నారు పోలూరులోని ఆర్ఎంకె హైస్కూల్ పరిసర ప్రాంతంలో 16 చక్రాల భారీ ట్రాలీ వాహనం రోడ్డు ఇరువైపులా సరిగా నిర్మాణం పూర్తికాని డ్రైనేజీ కాలువలో ఇరుక్కుపోవడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఈ ఘటనతో రహదారిపై రెండు వైపులా భారీగా




వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాల ప్రాంతం కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. రోడ్డు పక్కన నిర్మాణం పూర్తికాని డ్రైనేజీ కాలువల కారణంగానే ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు